# నిర్ణయం

దేవినేని ఉష

"అమ్మా! నామాట విను. రేవతి చాలా మంచి అమ్మాయి. ప్లీజ్ నువ్వు కాదనకు" బ్రతిమలాడాడు శేఖర్.

అనసూయమ్మ మొహం చిట్లించింది.

"శేఖర్! నీకిదేం బుద్ధి? నీ కోసం లక్షలు కట్నాలు ఇస్తామని వస్తున్నారు. వాళ్ళందర్నీ కాదని అందం లేని రేవతిని ఎలా చేసుకుంటావు"! విసుగ్గా ప్రశ్నించింది.

అనసూయ ఒక్కగానొక్క సంతానం శేఖర్. అతని తండ్రి పెద్ద వ్యాపారస్థుడు. శేఖర్ ఎమ్. కామ్ పూర్తి చేసాడు. అతనికి ఇంజనీరింగ్ కాలేజీలో జాబ్ వచ్చింది. శేఖర్ ఆకాలేజీలో జేరి ఆరు నెలలు అయింది.

అనసూయమ్మ కొడుకు వివాహం చేయాలని తలపెట్టింది ఎన్నో మంచి సంబంధాలు కాళ్ళ వరకూ వస్తున్నాయి. కానీ .శేఖర్ మాత్రం తమ హోదాకు సరిపడే ఫామిలీలోని అమ్మాయిలను అంగీకరించ దల్చుకోలేదు.

డబ్బు లేకపోయినా సామాన్యమైన అందం. దాన్ని మించిన వినయం, అనురాగం కలయువతిని అతను భార్యగా ఊహించుకుంటున్నాడు.

అలా అని డబ్బున్న వారి అమ్మాయిలు సంసారం చేయరని అతని అభిప్రాయం కాదు. తమకు కావాల్సినంత ధనం ఉంది. ఎదుథ ధనవంతుల అమ్మాయే ఈ ఇంటికి కోడలిగా వస్తే స్టేటస్ కోసం పాకులాడి తన జీవితంలో సరైన ఆనందం కలిగించదని అతని నమ్మకం.

శేఖర్ తండ్రి ఆనందరావుగారి దగ్గర గుమాస్తా జాబ్ చేసే వెంకట్రామయ్య కూతురు రేవతి శేఖర్‌కు బాగా నచ్చింది.

నెల రోజుల క్రితం శేఖర్ పనిమీద హైద్రాబాద్ వెళ్ళాడు. పని పూర్తి చేసుకుని బస్ డిపోకి వచ్చి విజయవాడ బస్ ఎక్కాడు. అతని ముందు సీట్‌లో ఒక అమ్మాయి కూర్చుంది.

ఆమె సన్నగా, పొడవుగా ఉంది. ఆమె అల్లుకున్న బారెడు జడమీదే శేఖర్ దృష్టి నిలిచి పోయింది. సైడ్ నుండి ఆమె మొహం అందరెగా ఉంది. శేఖర్‌కు ఎందుకో ఆమె చాలా బాగా నచ్చింధి. పదే పదే ఆమెనే గమనించసాగాడు.

ప్రయాణిస్తున్న బస్ హఠాత్తుగా ఆగిపోయింధి. అందరూ ఏమిటీ! అని ఉత్సుకతతో చూడసాగారు.

చెకింగ్ ఆఫీసర్స్ బస్‌లో ఎక్కారు. కండక్టర్ ఒక్కసారిగా నిశ్శబ్దంగా అయిపోయి ఒక పక్కగా నిలబడ్డాడు.

చెకింగ్ ఆఫీసర్స్ రావడం, బస్ చెక్ చేయడం అప్పుడప్పుడు ఇలా జరుగుతూనే ఉంటుంది. అందులోనూ ఇప్పుడు బస్‌లో స్పెషల్ ఆఫీసర్స్ ఎక్కారు. ముగ్గురు ఆఫీసర్స్ టికెట్స్ చెక్ చేయసాగారు. శేఖర్ ముందు సీట్లో కూర్చున్న అమ్మాయి కూడా టికెట్ చూపించింది.

ఒక ఆఫీసర్ శేఖర్ దగ్గరకు వచ్చాడు. శేఖర్ తన ఫాంట్ జేబులో చెయ్యిపెట్టి అదిరి పడ్డాడు. ఫాంట్ జేబులో పర్స్‌లేదు. హైదరాబాద్ బస్ డిపోలో టికెట్ తీసుకుని ఆటికెట్ పర్స్‌లో పెట్టుకుని పర్స్ ఫాంట్ జేబులో వేసుకున్నాడు. తరువాత కాంటీన్‌కు వెళ్ళి మంచినీళ్ళు తాగాడు. అంత వరకూ గుర్తు ఉంది. ఆతరువాత పర్స్ ఎలా పోయిందో గుర్తులేదు.

"ఏదండీ టికెట్"! ఆఫీసర్ అడుగుతున్నాడు రెట్టించి.

"అయాంసారీ నా పర్స్ పోయింది" మెల్లగా చెప్పాడు శేఖర్.

పర్స్ పోయినందుకు అతనికేం బాధలేదు కానీ టికెట్ లెస్ ట్రావెల్‌గా నిలబడాల్సి వచ్చినందుకు సిగ్గుగా ఉంది.

ఆఫీసర్ నమ్మలేదు. టిప్‌టాప్‌గా డ్రస్ వేసుకుని కూడా మోసాలు చేసే ప్రబుద్ధులు ఉన్నారని అతనికి అనుభవపూర్వకంగా తెలుసు.

"మిస్టర్! కట్టుకథలు అల్లకు. బస్ దిగు" ఆఫీసర్ కఠినంగా హెచ్చరించాడు. అందరూ కుతూహలంగా చూడసాగారు.

శేఖర్ మొహం అవమానంతో కంది పోయింది.

"ప్లీజ్! నేను చెప్పేది నిజం. దయచేసి నా మాట వినండి" అర్థించాడు.

"షటప్ ఐసే. ముందు బస్ దిగు రాస్కెల్! నీలాటి దొంగ పాసింజెర్స్ వల్ల మా ఉద్యోగాలు పోతాయి" కండక్టర్ చాలా రాష్‌గా శేఖర్ వీపు మీద చెయ్యి వేసి ముందుకు తోసాడు. శేఖర్ ముందుకు తూలాడు.

ముందుసీట్లో కూర్చున్న అమ్మాయి చప్పున లేచి శేఖర్‌కు ఆసరా ఇస్తూ అతను పడకుండా ఆపింది.

"సార్! ఈయన టికెట్ ఫైన్‌తో కలిపి నేను కడతాను. బిల్ ఇవ్వండి" ఆమె ధైర్యంగా అంది ఆఫీసర్‌తో. బస్‌లో అందరి చూపులు ఆమె మీదకు తిరిగాయి.

"చూడమ్మా! ఇలాటి మోసగాళ్ళను మేం నిత్యం చూస్తూనే ఉంటాం. అన్యాయానికి ఆనకట్ట వేయాలికానీ. అతనేదో ఎర్రగా, బుర్రగా ఉన్నాడని అతనికి ఇలా హెల్ప్ చేయడం దేశంలో చీడపురుగులను మరింత పెంచడమే" ఆఫీసర్ అన్నాడు.

రేవతి మొహం ఎర్రబడింది.

"ఆయన చీడపురుగు అని నాకు అనిపించట్లేదు. నిర్దోషులను శిక్షించడం మన చెదలు పట్టిన దేశానికి అలవాటే" నిర్లక్ష్యంగా అంటూ పర్స్ తీసింది.

శేఖర్ ఏమీ మాట్లాడలేక పోతున్నాడు. అతనిలోని సంస్కారం వాళ్ళతో పేచీ పడలేక పోతోంది.

"మీకు కావాల్సింది టికెట్ మనీ. అంతే కదా! ఫైన్‌తో సహా తీసుకోండి. ఆయన మాబంధువు. ఆయన్ని వదలండి" అంటూ పర్స్‌లో నుండి వందరూపాయలనోటు తీసి చెకింగ్ ఆఫీసర్ చేతిలో పెట్టింది.

ఆఫీసర్స్ ముగ్గురూ ఒకరినొకరు చూసుకుని ఓ. కే చేసుకున్నారు.

ఫైన్‌తో కలపి శేఖర్ టికెట్ తీసుకుని రశీదు ఛేంజ్ ఆమెకు ఇచ్చారు.

వాళ్ళు ముగ్గురూ బస్ దిగిపోయారు. బస్ స్టార్ట్ అయింది. అయితే బస్‌లో అందరూ శేఖర్, ఆమె గురించే చర్చించుకో సాగారు.

"థాంక్స్ మిస్! మీరు చేసిన హెల్ప్ కంఠంలో ప్రాణం ఉండగా మర్చిపోను. నన్ను పెద్ద అవమానం నుండి రక్షించారు" శేఖర్ ఆమెను కృతజ్ఞతతో చూస్తూ చెప్పాడు.

"ఫరవాలేదు. మీరు మోసగాళ్ళు అనిపించలేదు. అందుకే నాకు తోచిన సహాయం చేసాను" మొహమాటంగా నవ్వింది.

బస్ విజయవాడ జేరాక ఇద్దరూ బస్ దిగారు. "వస్తానండీ" అంది.

"అదేమిటి? మీరు నాకు ఇచ్చిన మనీ తిరిగి ఇచ్చేస్తాను. మీ ఎడ్రస్ ఇవ్వండి" అడిగాడు.

"భలేవారే. మీరు తిరిగి ఇస్తారనా నేను ఇచ్చింది. ఆపదలో ఉన్నారని......"

"అలాకాదు మీ ఎడ్రస్ ఇవ్వండి" శేఖర్ బలవంతం చేస్తే తను ఎడ్రస్ రాసిచ్చింది.

శేఖర్ రిక్షాలో ఇంటికి వచ్చేసాడు. బస్ విషయం తల్లీ, తండ్రితో అనలేదు.

మర్నాడు సాయంత్రం వందరూపాయలు తీసుకుని ఆమె ఇచ్చిన ఎడ్రస్ ప్రకారం వెళ్ళాడు.

ఆమె వాకిట్లోనే ఎదురు వచ్చింది. శేఖర్‌ను చూస్తూనే సంతోషంగా పలుకరించింది. ఇంతలో 'రేవతీ" అంటూ ఆమె తండ్రి వచ్చాడు.

శేఖర్‌ను చూస్తూ ఆయన ఆశ్చర్యపోయాడు.

"చిన్నబాబు గారూ! మీరు ఇలా వచ్చారేమిటి"? అంటూ శేఖర్ కూడా ఆయన్ని చూసి గుర్తుపట్టాడు.

"ఎవరునాన్నా! ఈయన మీకు తెలుసా"! రేవతి అడిగింది.

శేఖర్ ఎవరో వెంకట్రామయ్య చెప్పాడు. ఆయన శేఖర్‌కు అనేక మర్యాదలు చేసాడు. శేఖర్ రేవతి తనకు చేసిన హెల్ప్ సంగతి చెప్పాడు.

"మా అమ్మాయి హృదయం నవనీతం బాబూ! మీరేకాదు తనకు తెలిసినంత వరకూ ఎవరికి కష్టం వచ్చినా ఆదుకుంటుంది. బి. ఎ. చదివినా మా అమ్మాయికి గర్వం లేదు డబ్బులేని వాళ్ళం అయ్యాం కానీ మీలా డబ్బుంటే మా అమ్మాయి కర్ణుడి చెల్లెలు అయిఉండేది" గర్వంగా చెప్పాడు వెంకట్రామయ్య.

రేవతి సిగ్గుపడిపోయి లోపలకు వెళ్ళిపోయింది. శేఖర్ మనసులో రేవతి రూపం అల్లుకుపోయింది. పెద్దగా అందం లేకపోయినా, ధనవంతుల అమ్మాయి కాకపోయినా ఆమెలోని విశాలహృదయం, సౌశీల్యం అతన్ని ఆకర్షించాయి.

పెళ్ళి చేసుకుంటే రేవతినే చేసుకోవాలని ఆక్షణంలోనే నిర్ణయించుకున్నాడు

అతని నిర్ణయం అతని తల్లి అనసూయమ్మకు ఎంతమాత్రం నచ్చలేదు తమ హోదాకు సరిపడే సంబంధం వద్దని కొడుకు తక్కువ అంతస్థులోని పిల్లను చూసుకోవటం ఆవిడకు నచ్చలేదు

★ ★ ★ ★ ★

కొడుకు వ్యవహారం. అంతా ఆనందరావుకు చెప్పింది కొడుకు మీద ఆనందరావుకు చాలా విశ్వాసం ఉంది అతను ఏవిషయంలోనూ తప్పటడుగు వేయడని ఆయనకు తెలుసు



ఆయన వెంకట్రామయ్య గురించీ, ఆయన కూతురి గురించీ పూర్తి వివరాలు సేకరించాడు మంచి రిజల్ట్సు వచ్చాయి.

తండ్రీ, కొడుకూ ఒక మాట మీద నిలబడినా అనసూయమ్మ ఎంత మాత్రం అంగీకరించటం లేదు తల్లి అంగీకారం లేకుండా తెగించి పెళ్ళి చేసుకోవటం శేఖర్‌కు ఇష్టం లేదు.

★ ★ ★ ★ ★

ఆరోజు మహిళా మండలిలో టూర్ ఏర్పాటు చేసారు అనసూయమ్మ మహిళామండలి సెక్రటరీ ప్రెసిడెంట్ లలితాంబ కుమార్తె చందన అంటే అనసూయమ్మకు ప్రత్యేకమైన అభిమానం చందన బాగా చదువుకుంది ఇంగ్లీషు అనర్గళంగా దంచికొడుతుంది తెలుగు వచ్చిన వాళ్ళ దగ్గరకూడా ఇంగ్లీషు మాట్లాడి వాళ్ళు తెల్లమొహం వేస్తే ఎగతాళిగా నొసలు ఎగరేస్తుంది

లలితాంబ కూతురికి చాలా సొమ్ము ఇస్తుంది అనసూయమ్మకు చందన తన కోడలు అయితే బాగుంటు అని ఉంది ఆవిడతో వియ్యానికి లలితాంబ ఎప్పుడో అంగీకరించింది శేఖర్ విముఖత కారణంగా అనసూయమ్మ ఈ సంబంధం ఖాయం చేయడానికి జంకుతోంది. తీరా లలితాంబ వాళ్ళకిమాట ఇచ్చాకా శేఖర్ ఒప్పుకోక పోతే పరువు పోతుంది

తిరుపతి, కాళహస్తి, చంద్రగిరి మొదలైన దగ్గర దగ్గర ఊళ్ళు తిరిగి రావడానికి ప్రోగ్రాం వేసారు. అనసూయమ్మ కూడా ప్రయాణానికి సిద్ధం అయింది

మహిళా మండలిలోని సభ్యులు చాలామంది తమ అమ్మాయిలను వెంటపెట్టుకొచ్చారు.

అనసూయమ్మ కావాలని చందన పక్క సీట్‌లో కూర్చుంది

రేవతితో పెళ్ళికి తను అంగీకరించక పోతే శేఖర్ తన మాట కాదనలేక చందనను పెళ్ళి చేసుకుంటాడని చందన తెచ్చే కట్న కానుకలతో తమ ఇల్లు మరింత దేదీప్యంగా వెలిగి పోతుందని ఆమె ఆశ.

ప్రయాణంలో కొడుకు మొండితనం గురించి చందనకు చెప్పి ఆమె ద్వారానే కొడుకు మనసు మరలించాలని అనసూయమ్మ ఆలోచన

చందన పెదవులకు లైట్‌గా లిప్‌స్టిక్ వేసుకుంది. ఒడిలో ఒక ఇంగ్లీషు నవల పట్టుకుని కిటికీ లో నుండి బైటకు చూస్తూ కూర్చుంది. అనసూయమ్మ పదేపదే పలుకరిస్తుంటే చందనకు బోర్ కొట్ట సాగింది.

మొదట మర్యాదగా సమాధానాలు ఇచ్చినా రానురాను బోర్‌గా ఫీల్ అవసాగింది.

అనసూయమ్మ ఆ అమ్మాయి మనసు తెలుసు కోకుండా కొడుకు గురించి గొప్పగా చెప్పసాగింది.

వినీ వినీ చందనకు చిరాకెత్తి పోయింది. అనసూయమ్మ మాటలకు ఇంగ్లీషులోనే ముభావంగా జవాబులిస్తూ కిటికిలో నుండి బైటకు చూడసాగింది.

# మంచి మిత్రుడు మధుసూదనరావు



ప్రతివారికీ మిత్రులు చాలా మంది వుంటారు. కానీ.... వారందరితో మనం మాట్లాడాలని అనుకోము. కొందరు రాగానే.... ఈ జిడ్డు రాముడు ఎందుకు వచ్చాడురా బాబూ... అని లోలోపలే తిట్టుకుంటాం! మరి కొందరు సుత్తి వీరులు వుంటారు! వాళ్ళు ప్రొద్దుటే వచ్చి వెళ్ళారంటే.. ఆ రోజంతా ఆ సుత్తి దెబ్బలు అలాగే వుంటాయి!.... కొందరు రాగానే.... ఏదో తలమీద బరువు దిగిపోయినట్టుగా.... ఏదో ఒక సమస్య పరిష్కారం అయినట్టుగా అనిపిస్తుంది! అలాంటి.... మిత్రుడే.... మా మధుసూదనరావు.

వృత్తిరీత్యా.... ఎల్. ఐ. సి. ఏజెంట్ అయినా... ఆయన రాగానే కాస్సేపు మాట్లాడాలని అనిపిస్తుంది!.... నిజానికి.... ఎల్. ఐ. సి. ఏజెంట్‌ని చూడగానే చాలా మంది భయపడతారు! ...

ఎందుకంటే.... ఆ వృత్తి అలాంటిది కాబోలు! లైఫ్ ఇన్సూరెన్స్ కట్టించడానికో.... బాకీ వసూలు చేయడానికో ఇలాంటి వాళ్ళు వస్తారు తప్ప.... ఊరకరారు మహాత్ములు' వీళ్ళలో... చాలా విచిత్రమయిన మనుషులు వుంటారు!.... లైఫ్ ఇన్సూరెన్స్ మన కోసమే అయినా.. ఒక్కో పరిస్థితిలో వీళ్ళు.... యమకింకరుల్లాగా కనిపిస్తారు!

కానీ.... మధుసూదనరావుని చూస్తే.... ఎల్. ఐ. సి. ఏజెంట్‌లాగా కనిపించరు' మంచి మిత్రుడులాగా.... కనిపిస్తారు!

పాలసీ కట్టినా.... కట్టక పోయినా ఓసారి తప్పనిసరిగా కనిపించి ... నాలుగు మాటలు చెప్పి.... మూడు నిమిషాల్లో వెళ్ళిపోయే మిత్రుడు మధుసూదనరావు–

నాకు తెలిసి– పాలసీ కట్టిన తర్వాత.... కనిపించే ఏజెంట్లు తక్కువ! ... ఓటు వెయ్యడానికి కార్లో తీసుకు వెళ్ళి.... ఓటు వేశాక .. మన ముఖం కూడా చూడకుండా వదిలేసే రాజకీయ తత్వం వీళ్ళలో వుంటుంది!.. అలాంటి వాళ్ళని రప్పించాలంటే... పాలసీ ప్రీమియం ఆలస్యం చేస్తే సరి.. బ్రతికున్నామో లేదో అని కంగారుపడి వస్తారు యిలాంటి వారు!

కానీ... మధుసూదనరావు గారు అలాంటి వారు కాదు' అందుకే– ఆయన ఇటీవల ఏడవ కోటి రూపాయల భీమా ఏజెంట్‌గా.... గుర్తింపబడి అభినందనలు అందుకున్నారు'.... స్టార్‌హోం వాళ్ళు కాబట్టి.. ఎనిమిది సార్లు స్టార్ అవార్డు అందు కొన్నారు! నాలుగు సార్లు "అర్ధ కోటీశ్వరన్"గా గుర్తించ బడ్డారు! ఇప్పుడు "కరోర్‌పతి"గా అభినందన అందుకున్నారు!

శ్రీ యు. మధుసూదనరావు ఎవర్నీ పాలసీ కట్టమని, బాధించరు' వేధించరు!.... మధుసూదనరావు గారికి ఓ పాలసీ ఇస్తే బాగుంటుంది అనిపించేలా చేస్తారు' అటువంటి.... సేవా కార్యక్రమాలు చేసే తత్వం ఆయనది! అదే.... ఆయన వ్యాపారంలో గల అసలు కిటుకు' ఇలాంటి వారు ఒక కోటి కాదు... ఎన్నిసార్లు అయినా "కరోర్ పతి" కాగలరు! ఏమంటారు?....

– జీఎస్సార్

# నిర్ణయం

చందన్ని కోడలిగా చేసుకోవాలని విపరీతమైన కాంక్షతో ఉన్న అనసూయమ్మ చందన మనసులో కొడుకు రూపం ప్రతిష్టించడానికి పాటుపడసాగింది.

ఎలాగో తిరుపతి జేరారు. కాటేజ్‌లో బసచేసి దైవ దర్శనం చేసుకున్నారు. ఆ రాత్రి కాటేజ్‌లోనే గడిపి ఉదయం చుట్టుపక్కల ప్రదేశాలు చూడాలని అందరూ నిర్ణయించుకున్నారు.

చందనకు అనసూయమ్మ బస్‌లో మాట్లాడిన మాటలకు బోర్ కొట్టిపోయి తిరుపతిలో దిగాకా ఆవిడను తప్పించుకుని తిరగసాగింది. అనసూయమ్మ అది ఎంతమాత్రం గ్రహించుకోక చందనపై ప్రేమ ప్రదర్శించసాగింది. చందన వెళ్ళి తల్లి పక్కలో పడుకుంది.

ఒక రాత్రి హఠాత్తుగా ఎందుకో అనసూయమ్మకు మెలకువ వచ్చింది.

లలితాంబ, చందన స్వరాలు వినబడుతున్నాయి తగ్గుస్థాయిలో.

అనసూయమ్మ ఆసక్తిగా చెవులు రిక్కించింది.

'మమ్మీ! ఆఓల్డ్ ఉమెన్ నాప్రాణం తీసేస్తోంది. నాకు ఎందుకీ చెర"? చందన స్వరం విసుగ్గా వినిపిస్తోంది.

"ఆ, దాని బొంద. దానికే కొడుకు ఉన్నట్టు. వాడేదో రాజకుమారుడు అయినట్టు. మొన్నొకసారి హైదరాబాద్ నుండి ఆర్టీసీ బస్‌లో వస్తూ టికెట్ లేకుండా పట్టుబడ్డాడట. తీరా పట్టుకున్నాకా ఎవరినో దేబిరించి టిక్కెట్ కొనుక్కున్నాడట. అంతా పైని పటారం లోన లొటారం. వాడికి టికెట్ కూడా డబ్బులేదంటే వాళ్ళు ఎంత లాస్‌లో ఉన్నారో! అందుకే నిన్ను కోడలిగా చేసుకుంటే బాగా ముట్టచెప్తాం అని మనవెంట పడుతోంది. దాని కొడుకు ఎక్కిన బస్‌లోనే మీ చిన్నాన్న ఉన్నాడు ఆయన చూసి నాతో చెప్పాడు అదివరకైతే ఆ అబ్బాయి బాగుంటాడని నేనూ నిన్ను అతనికి ఇద్దాం అనుకున్నాను కానీ మీ చిన్నాన్న వచ్చి ఆ సంగతి చెప్పాకా నామనసు విరిగిపోయింది. సరే ఆమె అడిగినప్పుడే డైరెక్ట్‌గా నో అనేయవచ్చని నేను ఊరుకుంటున్నాను".

లలితాంబ అన్న మాటలన్నీ తననూ, కొడుకునూ ఉద్దేశించి అన్న మాటలని అనసూయమ్మకు అర్థం అయిపోయింది. నెత్తిన బండరాయి పెట్టినట్టుగా అయింది. కొడుకు ఎందుకు టికెట్ తీసుకోలేదో. కేవలం చెప్పుడు మాటల ఆధారంగా లలితాంబ ఆనిర్ణయం తీసుకున్నందుకు ఆవిడకు చాలా బాధ కలిగింది

శేఖరేకాదు మూడుతరాలు కూర్చుని తిన్నా తరగని ఆస్తి భర్త సంపాదించి పెట్టాడని ఆవిడకు తెలుసు. శేఖర్‌కు ఆడంబరం గిట్టదు. అందుకే కారు ఉన్నా అతను బస్‌లోనే ప్రయాణం చేస్తాడు.

"ఓగాడ్ మమ్మీ! ఇలా అయితే నేను ఈ అనసూయమ్మ కోడల్ని అయితే మన ధనరాసులన్ని వాళ్ళ ఇంట్లోకి నడిపించేలా ఉంది" చందన అంది.

"అవును దురాశ ఎక్కువలా ఉంది అయినా దానితో ఎవడు వియ్యం పొందేడు? పోనిద్దూ వెధవ సోది పడుకో" లలితాంబ అంది. ఇద్దరూ పడుకున్నారు నిశ్శబ్దంగా

చదువుకున్నా, అందం ఉన్నా, ధనం ఉన్నా చందనలో సంస్కారం లేదని అనసూయమ్మకు అర్థం అయింది ఆవిడకు తెల్లారి వాళ్ళ మొహాలు చూడాలంటే అసహ్యం అనిపించింది.

ఉదయం ఆతల్లీ, కూతుళ్ళు లేవకముందే తనకు ఒంట్లో బాగాలేదని తను ప్రయాణం కాన్సిల్ చేసుకుని తిరిగి వెళ్ళిపోతున్నానని మిగిలిన వాళ్ళతో చెప్పి బస్ డిపోకి వచ్చి విజయవాడ బస్ ఎక్కేసింది

* * * * *

ఇంటికి రావటమే శేఖర్‌ను పిలిచి టికెట్ లేకుండా ప్రయాణం చేసిన సంగతి చెప్పమని నిలదీసింది. తన గారాల, కొడుకు ఎవరినో దేబిరించుకుని డబ్బుతీసుకుని ప్రయాణం చేసాడని లలితాంబ అన్న మాట ఆవిడ హృదయంలో ముల్లు గుచ్చి నట్టుగా గుచ్చుతోంది.

శేఖర్ జరిగిందంతా తల్లికి చెప్పాడు భాగ్యవంతులు కాకపోయినా రేవతి చూపించిన ఉదారత చెప్పాడు

అంతా విన్నాకా అనుసూయమ్మ హృదయం రేవతిపట్ల ప్రేమతో పొంగిపోయింది.

ధనవంతుల అమ్మాయి చందనలో లేని సంస్కారం పేద అమ్మాయి రేవతిలో ఉన్నందుకు ఆమె మనసు పొంగిపోయింది.

"శేఖర్! నువ్వు తీసుకున్న నిర్ణయం నేను మనస్ఫూర్తిగా అంగీకరిస్తున్నాను నాన్నా"! సంతోషం నిండిన స్వరంతో చెప్పింది.

శేఖర్ మొహం విప్పారింది. □